# కొంటె కోణంగి

మేలటూరి భాగవత మేళ నాటకం ఒకటి నా చిన్నప్పుడు ఎప్పుడో చూశాను. మొన్న ఆ మధ్య మా మేనమామ సాయిబాబు గారితో మాట్లాడుతూ ఉంటే ఆ ప్రస్తావన వచ్చినది. అప్పుడు మా మావయ్య "ఒరే అబ్బాయి, ఆ నాటకంలో "కొంటె కోణంగి" పాత్ర గుర్తు ఉందా నీకు?" అని అడిగారు. నాకు లీలగా గుర్తు ఉండి, సరే అసలు ఆ పాత్ర సంగతి, విశేషాలు చెప్పమని అడిగితే ఈ క్రింది విధంగా చెప్పారు..

ఇక చదువుకోండి

ఈ కొంటె కోణంగి వాలకమే అదో రకంగా ఉంటుంది, ఈ పాత్ర ప్రవేశానికి ఒక హద్దూ పద్దూ ఉండదు. సమయానుకూలంగా ఎప్పుడు పడితే ప్రేక్షకుల మధ్యకి వచ్చి , వారిని ఆనందపరుస్తూ ఉంటాడు.

మీకు ఇతర భాగవత ప్రదర్శనల్లో "విదూషక", "కేతి గాడు" పాత్రలు తెలిస్తే ఈ పాత్ర కూడ అలాంటిదే అని అర్థం అవుతుంది.

సరే ఈ కొంటె కోణంగి పని ఏమిటి అంటే స్థూలంగా, ఇతర పాత్రల మధ్య కలహాలు పెట్టటం, వాటిని చమత్కారంగా పరిష్కరించడం, ప్రేక్షకులలో ఒక ప్రేక్షకుడిగా నటించడం మొదలయినవి అన్న మాట.

హంగుదారులు "ఎవరు నువ్వు" అని అడిగితే "నేనా కొంటె కోణంగిని...ఈ రోజు జరగబోయే వసంతోత్సవం యే ఆటంకం లేకుండా జరిపించడానికి , భాగవత ప్రదర్శన నిరాటంకంగా జరిపించటానికి వచ్చాను. మరి చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకి ఉచిత మర్యాదలు అవీ జరిపించారా?"



Vamsi M Maganti www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అని తిరుగు ప్రశ్నలు వేసి, వాటికి సమాధానాలు రాబట్టుకుని చటుక్కున మాయమయిపోయే పాత్ర అన్న మాట ఈ కొంటె కోణంగి.

అదండీ కొంటె కోణంగి పాత్ర కథ.

Keywords: konTe kONangi, mElaTUri bhAgavata katha, kEti gADu, vidooshakuDu, mELa



PDF created with pdfFactory trial version www.pdffactory.com